J-Lab Inauguration by Prof. A. Venugopal Reddy, Honorable Vice Chancellor, JNTUH, Hyderabad-23 March 2018

Airtel 7:27 AM 23%

ప్రభుత్వం నిర్ణయించింది. నిజాంపేట కేశినేని ట్రావెల్స్ వెన

ధన్‌రాజ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 'అంకుర ప్రయోగశాల' ప్రారంభం



ప్రయోగశాలను సందర్శించిన వీసీ వేణుగోపాల్‌రెడ్డి

**బాచుపల్లి(నిజాంపేట), న్యూస్‌టుడే:** బాచుపల్లిలోని గోకరాజు రంగరాజు సాంకేతిక కళాశాల(జీఆర్ఐటీ)లో జే-ల్యాబ్స్ పేరుతో 'అంకుర ప్రయోగశాల'ను శుక్రవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీ-హబ్‌కు అనుసంధానంగా ఈ కేంద్రం కొనసాగుతుందన్నారు. దీన్ని ప్రారంభించిన జేఎన్‌టీయూ వైస్‌ఛాన్స్‌లర్ ఎ.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగో పారిశ్రామిక విప్లవం సందర్భంగా విద్యార్థులు కొత్త ఆవిష్కరణలు రూపొందించాలన్నారు. రైతులతో పాటు సమాజానికి ప్రయోజనకరమైన అంశాలపై దృష్టి సారించాలన్నారు. అనంతరం కేంద్రంలోని ఆయా విభాగాలను ఆయన సందర్శించారు. ప్రిన్సిపల్ జె.ప్రవీణ్, కళాశాల యాజమాన్య ప్రతినిధి జి.వి.కె.రంగరాజు, ప్రయోగశాల సమన్వయకర్తలు నాగేంద్ర, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణల దిశగా పయనించాలి

**విద్యార్థులకు జేఎన్‌టీయూహెచ్ వీసీ ప్రొ. వేణుగోపాల్ రెడ్డి సూచన**



జె-ల్యాబ్స్‌ను పరిశీలిస్తున్న వీసీ ప్రొ. వేణుగోపాల్ రెడ్డి తదితరులు

జగద్గిరిగుట్ట: పారిశ్రామిక విప్లవం నేపథ్యంలో విద్యార్థులు ఆవిష్కరణల దిశగా శ్రమించి, నూతన అంకురాలు ఏర్పాటు చేసే విధంగా కృషిచేయాలని జేఎన్‌టీయూహెచ్ వీసీ ప్రొ. వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బాచుపల్లిలోని గోకరాజు రంగరాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం అంకుర ప్రయోగశాల (జె-ల్యాబ్స్ ) ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ మాట్లాడుతూ జె ల్యాబ్స్ అందుకు అవసరమైన అన్ని సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్ వనరులను సమకూరుస్తుందన్నారు. రైతులు, మౌలిక వసతుల రంగాలకు ఈ ఆవిష్కరణలు దోహదపడాలని పేర్కొన్నారు.యాజమాన్యాన్ని అభినందించారు. ప్రిన్సిపాల్ డా. జె.ప్రవీణ్, యాజమాన్య ప్రతినిధి జీవీకే రంగరాజు, ప్రయోగశాల సమన్వయ కర్తలు డా. నాగేంద్ర, ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.